VISHWA CHETHANA DEGREE COLLEGE ★ - 562106 ★

**SE – 032**

# I Semester B.Com./B.B.A. Degree Examination, January 2025
## (SEP 2024-25)
## TELUGU LANGUAGE (Paper – I)
## Classical Telugu Literature and Prose

Time : 3 Hours | Max. Marks : 80

***Instruction** : **All** questions are **compulsory**.*

I. ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానాలను రాయండి. **(10×1=10)**

1) కుమారాస్త్ర విద్యా ప్రదర్శనం పాఠ్యభాగం కర్త
A) తిక్కన B) ఎర్రన C) నన్నయ D) మొల్ల

2) ఆంధ్రుల సాంఘికాచారములు ఎవరి రచన ?
A) యస్వీ జోగారావు B) ఖండవల్లి లక్ష్మీరంజనం
C) తూమాటి దోణప్ప D) వేటూరి శివరామ శాస్త్రి

3) బెజ్జమహాదేవి రచనకర్త
A) నాచన సోమన B) మల్లికార్జున C) నన్నెచోడుడు D) పాల్కురికి

4) నన్నయ ఏ కాలము వాడు ?
A) 11 B) 12 C) 13 D) 14

5) సాహిత్య పోషణమూ రచన కర్త
A) వేటూరి B) ఖండవల్లి C) యస్వీ. జోగారావు D) తూమాటిదోణప్ప

6) ద్విపదకు కావ్య గౌరవం కలిగినవాడు
A) పోతన B) పాల్కురికి C) మల్లన D) ధర్మన్న

7) నన్నయకు గల బిరుదు
A) కవిబ్రహ్మ B) ఆదికవి C) సహజ పండితుడు D) కరీభ వజ్రాంకుడు

8) అ, ఈ, ఏ ________
A) త్రికములు B) గుణములు C) సరళములు D) దీర్ఘములు

9) తెలుగు సంస్థానాలూ–సాహిత్య పోషణ పాఠ్య గ్రంథ రచయిత
A) జి. నాగయ్య B) యస్వీ జోగారావు C) తూమాటి దోణప్ప D) పైవారందరూ

10) మొట్టమొదటి యక్షగానం
A) కిరాతార్జునీయం B) సుగ్రీవ విజయం C) పై రెండూ D) పైవేవీ కావు

P.T.O.

II. ఈ క్రింది వాటిలో **ఒక** దానికి భావమును రాయండి. **(1×10=10)**

1) భీమాటోపభుజ ప్రతాపమహిమ భీమాచలం బెత్తిసు
త్రామాద్యష్ట దిగీశ సైన్యముల సంగ్రామంబులో నోర్చియు
ద్దామప్రౌఢిఁ జెలంగుచుండెడ కరాధాముండనాముండటన్
రామున్ గీమునిఁ జెప్ప గిప్ప నగరా రాకేందుబింబాననా

2) తల్లి గల్లిన నేల తపసి గానిచ్చు
దల్లి గల్లిన నేల తల జడ ల్గట్టు
దల్లియున్న విషంబు ద్రావ నే లిచ్చు
దల్లి యుండిన దోళ్లుదాల నే లిచ్చు

III. ఈ క్రింది వాటిలో **నాల్గింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. **(4×5=20)**

1) వారక వర్ణించుజనరవం బిది యధిపా.
2) ఉగ్గులు వొసియు నువిద సంప్రీతి.
3) నే నారత్నంబు నమ్మి నీ కీయఁ జుమి.
4) పారముచను టెఱుఁగ వలయు భవదీయసభన్.
5) తొంగిళ్లవై నిడి లింగమూర్తికిని.
6) దేవియ రక్షింప మనకు దిక్కగు మీఁదన్.

IV. ఈ క్రింది వాటిలో **నాల్గు** లఘు ప్రశ్నలకు సమాధానములు వ్రాయునది. **(4×5=20)**

1) బొమ్మలాట – యక్షగానం స్వరూప స్వభావాల్ని తెలియజేయండి.
2) సాహిత్య పోషణము గురించి రాయండి.
3) మొల్ల రచనలు తెల్పండి.
4) ఆర్య – ద్రావిడ సంస్కృతి భేదములను తెల్పండి.
5) యక్షగానాన్ని నిర్వచించి, దాని లక్షణాలను వివరించండి.
6) త్రికసంధి సోదాహరణంగా వివరించండి.

V. ఈ క్రింది ప్రశ్నలలో **రెండింటికి** సంక్షిప్తంగా సమాధానాలు రాయండి. **(2×10=20)**

1) బెజ్జమహాదేవి కథలో తల్లి కుమారుణ్ణి తీర్చిదిద్దిన విధానాన్ని వివరించండి.
2) హనుమంతుడు సీతాదేవిని సందర్శించిన ఘట్టాన్ని వివరించండి.
3) ఆంధ్రుల సాంఘికాచారాలపై ఆధునిక నాగరికతా ప్రభావాన్ని తెల్పండి.
4) తిరుపతి వేంకటకవుల అవధాన విద్య గురించి వ్రాయునది.

---